# జీవము గల దేవుడు

**స్తుతి**—దేవుడు ఏమైయున్నాడో దానినిబట్టి, దేవుని యొక్క గుణగణాలనుబట్టి, ఆయన నామమునుబట్టి, ఆయన స్వభావమునుబట్టి ఆయనను స్తుతించుదాము.

దేవుని గుణ లక్షణములు—దేవుడే జీవము

**నిర్వచనము**—దేవుడే మన భౌతిక, మానసిక మరియు ఆత్మీయ అనుభవమైయుండి మనకు ఉనికిని కలుగజేయువాడు.

**లేఖన భాగములు**—నెహెమ్యా 9:6, యోహాను 5:21, యోహాను 6:47-51.

**పాపములు ఒప్పుకొనుట**—మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. I యోహాను 1:9 (NASB)

**కృతజ్ఞతలు చెల్లించుట**—దేవుడు చేసిన ప్రతి కార్యములకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. 1 థెస్సలొనీకయులు 5:16

**మధ్యవర్తిత్వము**—ఇతరుల తరుపున ప్రార్ధించుటకు దేవుని వద్దకు వద్దాము.

**మన స్వంత పిల్లల కొరకు**—ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్ధించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్దించాలి. ఆ తర్వాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్ధనావసరత కొరకు ప్రార్ధించాలి.

**లేఖన భాగము**—ప్రభువా, ______ అతడు/ఆమెకు జీవమార్గమును తెలియజేయుము. _______ అతడు/ఆమెను నీ సన్నిధిలో సంపూర్ణ సంతోషముతో నింపుము. నీ కుడిచేతిలో నిత్యము సుఖములుకలవు. (కీర్తనలు 16:11)

మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

**ఉపాధ్యాయులు / పాఠశాల సిబ్బంది**—ఈ క్రింది వాక్యమును బిడ్డల కొరకు పెట్టి ప్రార్ధించండి.

లేఖన భాగము ________ చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపునకు తిరిగి, నీ యందలి విశ్వాసముచేత, పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరువుము దేవా! అపోస్తలలుల కార్యములు 26:18.

## పాఠశాల యొక్క అవసరతలు

1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్ధించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విద్యార్ధుల యొక్క క్షేమము కొరకు ప్రార్ధించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్ధనావసరతల కొరకు ప్రార్ధించండి.

## ప్రార్ధించే తల్లుల ప్రార్ధనావసరతలు

1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్ధన చేత కప్పబడాలి మరియు ప్రార్ధించే గుంపులు నిలకడగా ఉండాలి అని ప్రార్ధించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో వుండునట్లు మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్ధించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్ధించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్తులవుటకు ప్రార్ధించండి.

**ప్రార్ధనా సహవాసములో మనము ప్రార్ధించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తంగా ఉంటుంది**

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్
momsinprayer.org